***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది: 15 జూన్, 2021.**

## పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెంపుకు వ్యతిరేకంగా 18న రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు

పెట్రోలు, డీజిల్ నిత్యావసర వస్తువులు, మందులపై పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించాలని ఈనెల 16 నుండి 30 వరకు దేశ వ్యాపితంగా ఆందోళనలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలుపునిస్తున్నాయి. దీనిలో భాగంగా మొదటి దశగా రాష్ట్రంలో ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు, ధర్నాలు నిర్వహించాలని వామపక్షాలు పిలుపు నిస్తున్నాయి. ఈ నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

మేలో 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత ఇప్పటి వరకు 21 సార్లు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారు. ఒకవైపు దేశవ్యాపితంగా కోవిడ్ విస్తరించి ప్రజల ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం బాధ్యతారాహిత్యం. అత్యవసరమైన మందులు సైతం అక్రమ నిల్వలు చేస్తూ బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నా ప్రభుత్వం నివారించడంలో విఫలమైంది. ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడు నిరుద్యోగం పెరుగుదల, ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం వలన ప్రజలకు ఆహారకొరత తీవ్రమయింది.

ప్రజలను తక్షణం ఆదుకోవడానికి మోడీ ప్రభుత్వం వెంటనే ఆదాయపు పన్ను చెల్లింపు పరిధిలో లేని కుటుంబాలకు నెలకు రూ.7,500లు చొప్పున ఆరు నెలలపాటు చెల్లించాలని పిఎంజికెవై క్రింద ప్రతి వ్యక్తికి 10 కిలోలు ఆహారధాన్యాలు, పప్పు ధాన్యాలు, వంటనూనె, చక్కెర, సుగంధి ద్రవ్యాలు, టీ మొదలైనవాటితో కూడిన ఆహార వస్తు సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి/మధు)<br>సిపిఐ(యం) | (బి.బంగార్‌రావ్)<br>పార్టీసిపిఐ(యంఎల్) లిబరేషన్ |
| (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు |